


78 మందికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం మసకపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 78 మంది రోగులను పరీక్షించి మందులు అందజేశారు. జన మిత్ర అధ్యక్షులు, రవ్వా భూషణం ఆధ్వర్యంలో ఎల్‌వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి కుపీశెట్టి రఘురాం వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో కంటి వైద్యులు పద్మ, విజయ్ సునంద్, నగేష్, కొండలరావు, వెంకటేష్, రవి, దుర్గాప్రసాద్ కూటమి పార్టీ నాయకులు చోడే శివశేఖరరావు, మాజీ సర్పంచ్, సొసైటీ అధ్యక్షులు గడ్డం బన్నీ తదితరులు పాల్గొన్నారు.



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

సమస్యలపై యుటిఎఫ్ రణభేరి

అడుగడుగునా ఉపాధ్యాయుల నీరాజనం

సమస్యలపై వినతుల అందజేత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి, విలేకర్లు

ఉపాధ్యాయ సమస్యలపై యుటిఎఫ్ రణభేరి మోగించింది. ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రణభేరి జాతా తూర్పు గోదావరి జిల్లాల్లో ఉత్సాహంగా సాగింది. తుని వద్ద ప్రారంభమైన ఈ జాతా కాకినాడ, ఎస్‌ఆర్ జిల్లాల మీదుగా గోకవరం వద్ద తూర్పు గోదావరి జిల్లాలోకి ప్రవేశించింది. జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, ఎ.షరీఫ్ ఆధ్వర్యంలో గోకవరం వద్ద ఉపాధ్యాయులు, ఉద్యోగులు జాతాకు ఘనంగా స్వాగతం పలికారు. గోకవరం ఎంఆర్‌సి భవనం వద్ద ఉభయ గోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సి గోపిమూర్తి జాతాను ప్రారంభించారు. ఈ జాతా కోరుకొండ, రాజానగరం, రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం రూరల్, కడియం మండలాల మీదుగా సాగి మండపేట వద్ద కోనసీమ జిల్లాలోకి ప్రవేశించింది. రామచంద్రపురం, తాళ్లరేవు, యానాం, ముమ్మిడివరం మీదుగా అమలాపురానికి చేరుకుంది.

గోకవరం గుమ్మల దొడ్డి హైస్కూల్లో ఉపాధ్యాయులను కలిసి జాతా సభ్యులు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కోరుకొండ గర్ల్స్ హైస్కూలు దోసకాయలపల్లి హైస్కూలు, నరేంద్రపురం హైస్కూల్లో పర్యటించి ఉపాధ్యాయులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు సమస్యలపై ఎంఎల్‌సి గోపిమూర్తికి వినతిపత్రాలు అందించారు. అనంతరం రాజానగరం హైస్కూలు, హౌసింగ్ బోర్డ్ కాలనీ మీదుగా లాలాచెరువు మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో ఉపాధ్యాయులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కామన్వెల్త్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని చల్లా బత్తుల జాహిత గుణ తల్లిదండ్రులకు యుటిఎఫ్ నగరశాఖ సమకూర్చిన రూ.40 వేలను ఎంఎల్‌సి చేతుల మీదుగా అందించారు. అలాగే నెహ్రూ నగర్ హైస్కూలు, ధవళేశ్వరం గర్ల్స్ హైస్కూల్, వేమగిరి హైస్కూలు, కడియం హైస్కూల్లో పర్యటించి ఉపాధ్యాయులతో మాట్లాడారు.



జాతాకు స్వాగతం పలుకుతున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

ఈ సందర్భంగా పలు సెంటర్లలో ఉపాధ్యాయులను ఉద్దేశించి గోపిమూర్తి మాట్లాడారు. బోధనేతర పనులు ఎక్కువగా ఉండటం వల్ల నాణ్యమైన విద్య పేదపిల్లలకు అందటంలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధ్యాయులపై యాప్‌ల భారం మరింత పెరిగిందన్నారు. అధికారం చేపట్టి 15 నెలలైనా ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నెరవేర్చ లేదన్నారు. సమస్యలు నేటికీ అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. పిఆర్‌సిని గాలికొదిలేసిందన్నారు. డిఎ బకాయిలు నేటికీ చెల్లించలేదన్నారు. సిపిఎస్ రద్దు చేయకుండా మోసం చేసిందన్నారు.

రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలి

పాఠశాల విద్యారంగ సమస్యలపై ఈ నెల 25న విజయవాడలో నిర్వహించే యుటిఎఫ్ రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని పిడిఎఫ్ ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి పిలుపునిచ్చారు. బుధవారం రాజమండ్రి కోరుకొండ రోడ్డులో ఉన్న యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నరైనా ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఉపాధ్యాయులపై యాప్‌ల భారం పెరిగిందన్నారు. విద్యా శక్తి కార్యక్రమాలు, పరీక్షల మూల్యాంకనాలు, ఆన్‌లైన్‌లో అప్లోడ్, గ్రీన్ పాస్‌పోర్ట్ వంటి బోధనేతర కార్యక్రమాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని చెప్పారు. తక్షణమే పిఆర్‌సి కమిటీని ప్రకటించాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన రూ.20 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఎలను చెల్లించాలన్నారు. ఈనెల 18 నుంచి జరిగే శాసన మండలి సమావేశాల్లో ఈ సమస్యలు లేవనెత్తుతానని తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.అరుణకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే పిఆర్‌సి వేయాలన్నారు. మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు జ్యోతిబసు, టి.చక్రవర్తి, వివిధ జిల్లాల కార్యదర్శులు చిలుకూరి శ్రీనివాసరావు, కె.కృష్ణ ఆయా మండలాల యుటిఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



సమస్యలపై వినతులు స్వీకరిస్తూ...



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి గోపిమూర్తి



ముమ్మిడివరంలో యుటిఎఫ్ జాతా

హామీలను వెంటనే అమలు చేయాలి

సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల డిమాండ్

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సమగ్రశిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. బుధవారం సఖినేటిపల్లి మండల విద్యా శాఖాధికారి కార్యాలయం ఆవరణలో నిరసన చేపట్టారు. గత ప్రభుత్వంలో చేసిన సమ్మెకాలంలో ప్రస్తుత సిఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పూర్తి హామీ ఇచ్చారని వారు గుర్తుచేశారు. ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాలనే నమ్ముకున్న ఉద్యోగులకు ప్రభుత్వం న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. ప్రధానంగా హెచ్‌ఆర్‌పాలసీ అమలు చేయాలని, మినిమం ఆఫ్ టైం స్కేల్ అమలు చేసి ఇతర సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయాలని, వేతనాలు పెంపు,



నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులు

తదితర డిమాండ్లతో నిరసన చేపట్టి పరిష్కరించాలని కోరారు. అక్టోబర్ 12న విజయవాడ కేంద్రంగా దశాబ్ద ఐక్యత - భవిష్యత్తు పోరాట సభ రాష్ట్ర కమిటీ నిరసన కార్యక్రమం చేపడుతున్నామని వారు హెచ్చరించారు. విధంగా పెండింగ్ జీతాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజినీ కుమారి,శాంతి, దివ్య, రాజబాబు, మల్లేష్, సంధ్య, సాగర్, ప్రశాంత్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటరీకరణపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

కంప్యూటరీకరణపై రైతులు అవగాహన పెంచుకోవాలని గొల్లవిల్లి సహకార సొసైటీ అధ్యక్షుడు మంచెం బాలకృష్ణ అన్నారు. గొల్లవిల్లి సహకార సొసైటీ కార్యాలయంలో బుధవారం ఆయన అధ్యక్షతన మహాజనసభ, ఆర్థిక అక్షరాస్యత, డిసిసిబి మండల పరిధిలోని రైతులకు సొసైటీ కంప్యూటరీకరణపై అవగాహనా సదస్సు నిర్వహించారు. డిసిసిబి మేనేజర్ పిఎఆర్‌ఎన్.శర్మ మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ పద్ధతులకు అనుగుణంగా రైతులు కూడా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సాగు నీటి సంఘ అధ్య క్షుడు నల్లా సత్య నారాయణ, మాజీ సహకార సొసైటీ అధ్యక్షులు గొల కోటి



మాట్లాడుతున్న సొసైటీ అధ్యక్షుడు బాలకృష్ణ

సత్తిరాజు, మారిశెట్టి పుండరీ కాక్షుడు, రైతులు అడబాల సత్యనారాయణ, మద్దింశెట్టి సీతారామ స్వామి, సిఇఒ, మంచెం బాబి, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 'శాట్' పరీక్ష

ప్రజాశక్తి - రామచంద్రపురం

అభ్యసన సామర్థ్యాలను గుర్తించేందుకే 'శాట్'లో భాగంగా జిల్లా వ్యాప్తంగా 11,628 మందికి తెలుగు, గణితం పరీక్షలు బుధవారం నిర్వహించారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను గుర్తించి అందుకనుగుణంగా విద్యాబోధన చేపట్టేందుకు జిల్లా విద్యాశాఖ వినూత్న ప్రయోగం చేపట్టిందని సమగ్ర శిక్షా అకడమిక్ మానటరింగ్ అధికారి పి.రాంబాబు పేర్కొన్నారు. ద్రాక్షారామ జడ్‌పి ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న



పరిశీలిస్తున్న సమగ్ర శిక్షా ఎఎంఒ రాంబాబు

స్కిల్స్ ఎనాలసిస్ టెస్ట్(శాట్) పరీక్షను పరిశీలించారు. పాఠశాల హెచ్ఎం పి.శేఖర్ పరీక్షల జరుగుతున్న తీరుతెన్నులను రాంబాబుకు వివరించారు. డిఇఒ డాక్టర్ షేక్ సలీం బాషా వినూత్నంగా ఆలోచించి, ప్రయోగాత్మకంగా ఈ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ బి.హనుమంతరావు తెలిపారు.



మంత్రి దుర్గేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అమలాపురం జనసేన నాయకులు

మంత్రి దుర్గేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - అమలాపురం


ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి, జనసేన పార్టీ పిఎసి సభ్యులు కందుల దుర్గేష్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం నుంచి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రి దుర్గేష్‌ను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిక్కాల సతీష్, జిల్లా సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు, అరళ్ళపల్లి దుర్గ, గోలకోటి వెంకటేష్, గనిశెట్టి లలిత తదితరులు ఉన్నారు.

ముమ్మిడివరం ఎంపిడిఒగా దీక్షితులు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జెఎల్‌ఎన్.దీక్షితులు ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ పని చేసిన వెంకటాచార్యులు ఉద్యోగ విరమణ చేయడంతో దీక్షితులు ఎంపిడిఒగా బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు ఆయన అమలాపురం పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరింగ్ కార్యాలయంలో ఎఒగా పని చేస్తూ బదిలీపై వచ్చారు.

కార్టూ'నిజం'



వాడపల్లిలో శరవేగంగా అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వచ్చే యాత్రికులకు ఇబ్బందులు తలెత్తకుండా శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు అన్నారు. బుధవారం ఆయన ఆలయం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను ఆలయ డిసి నల్లం సూర్యచక్రధరరావు, కూటమి నాయకులతో పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధిక సంఖ్యలో తరలివస్తున్న యాత్రికుల సౌకర్యార్థం ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. చంటిపిల్లలు, తల్లులకు సులువుగా దర్శనం చేసుకునేలా ఇప్పటికే ఒక స్లాట్ ఉందని త్వరలో మరో స్లాట్ మొదలవుతుందన్నారు. అక్టోబర్ 10వ తేదీ నుంచి స్వామివారికి బ్రహ్మోత్సవాలు జరగబోతున్నాయని తెలిపారు. వకుళమాత అన్నదాన భవనాన్ని త్వరలోనే వినియోగం లోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించామన్నారు. ఇప్పటికే అన్నదాన భవనంలో సెంట్రలైజ్డ్ కిచెన్, డైనింగ్ మెటీరియల్స్ నిమిత్తం పశ్చిమగోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్, భారతీయ విద్యా భవన్ వారు నిధులు అందించడానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. పక్కనే ఒక డార్మిటరీ ఏర్పాటు కోసం అనుమ తులు లభించాయని అన్నదాన కేంద్రం నిర్మాణం అనం తరం టెండర్లు పిలిచి రూ1.25 కోట్లతో డార్మటరీ పనులు సైతం మొదలవుతాయి అన్నారు. తిరుమల తరహాలో కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసి స్లాట్ల విధానంలో స్వామి వారి దర్శనం యాత్రికులు



మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు

చేసుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం రూ.14 కోట్ల నిర్మాణం వ్యయం అంచనాలతో కంపార్ట్మెంట్ల నిర్మాణానికి డిజైన్లు రూపొందుతున్నాయని తెలిపారు. రూ.1.25 కోట్లతో గృహ సంకల్ప వద్ద క్యూలైన్లు దగ్గర అభివృద్ధి పనులు, పార్కింగ్ ప్రదేశం వద్ద ఏడెకరాల స్థలాన్ని లెవెలింగ్ చేశామన్నారు. కొత్త బ్రిడ్జి నుంచి వాడపల్లి వరకు ఉన్న రహ దారిని డబల్ లైన్ చేయాలని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఆయన స్వయంగా వచ్చి చూసి అనుమతులు మంజూరు చేస్తామని తెలిపినట్లు ఎంఎల్‌ఎ బండారు తెలియజేశారు. ఆలయం వెనకాల ఫ్లయ్‌ఓవర్ బ్రిడ్జి వద్ద ఎస్కెలేటర్ ఏర్పాటు కోసం ప్రణాళికలు రూపొంది స్తున్నట్లు తెలిపారు. కొత్త పార్కింగ్ ఏరియా నుంచి ఏటిగట్టు మీదుగా రావులపాలెం గౌతమి బ్రిడ్జి వరకు రహదారి నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే దీని కోసం నిధుల కోసం రుడాతో పాటు, రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌తో నిధుల గురించి చర్చించామన్నారు.

పంచాయతీల ఆదాయం మెరుగుదలే లక్ష్యం

ప్రజాశక్తి - ఆలమూరు

గ్రామ పంచాయతీల ఆదాయం మెరుగుదలే లక్ష్యంగా కార్యదర్శులు పనిచేయాలని డిఎల్‌డిఒ ఎస్‌టివి.రాజేశ్వరరావు ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ ఎ.రాజు అధ్యక్షతన గ్రేడ్ వన్ టు ఫైవ్ కార్యదర్శులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



సమీక్షలో పాల్గొన్న ఎంపిడిఒ తదితరులు

గ్రామాలలో ఆదాయ వనరులు మెరుగుపరచుకుంటూ పంచాయతీలను అభివృద్ధి పదంలో నడిచేలా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఎఒ మెహర్ ప్రకాష్, కార్యదర్శులు సాయి ప్రసాద్, మోక్షంజలి, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌ఎంఇ రిజిస్ట్రేషన్‌పై అవగాహన

ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రభుత్వం అందించే రాయితీలకు 'ఎంఎస్‌ఎంఇ' ఉదయం రిజిస్ట్రేషన్ నమోదు చేసుకుని సబ్సిడీలు పొందాలని ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ సూచించారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఉదయం రిజిస్ట్రేషన్-ఎంఎస్‌ఎంఇపై అవగాహనా సదస్సు నిర్వహించారు. సంక్షేమహాస్టల్‌లో విద్యార్థులకు అవస రమైన నిత్యావసరాలు అందించేందుకు ఒక వ్యక్తి ఆన్ లైన్ టెండర్‌లో పాల్గొనే అవకాశం కలుగుతుందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి వర్గాలు, నిరుద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ రకాల సబ్సిడీలు, రాయితీలు పొందడానికి ఈ రిజిస్ట్రేషన్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల కేంద్రం డిఆర్ డిఎ అధికారులు, జడ్‌పిటిసి బూడిద వరలక్ష్మి, స్టేట్ శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొంతు పెదబాబు, ఎంపిడిఒ బి.మమత, కూటమి నాయకులు, చిరు వ్యాపా రులు,మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడాలి

అయినవిల్లి : ప్రతిపక్షం కూటమి ప్రభుత్వం మీద లేనిపోని విమర్శలు చేస్తోందని, కానీ తాము చేస్తున్న అభివృద్ధి పనులు ప్రత్యక్షంగా చూస్తే వాస్తవం తెలుస్తుందని ఎంఎల్‌ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు. అయినవిల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జనరల్ బాడీ సమావేశం ఎంపిపి మట్టపర్తి నాగ విజయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఎంఎల్‌ఎ గిడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పై వివిధ శాఖ అధికారులు



సదస్సులో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ గిడ్డి

సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలు ఎంతవరకు పరిష్కారం అయ్యాయో సమీక్షించాలని, ఇంకా పెండింగ్‌లో ఉన్న సమస్యలు ఉంటే వచ్చే సమావేశానికి ముందు వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి సభ్యుడు గన్నవరపు శ్రీనివాసరావు, అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 20 మంది ఎంపిక

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురంలోని మూడు రోజులుగా ఉపాధి కార్యాలయంలో నిర్వహిస్తున్న జాబ్‌మేళా వివిధ కంపెనీలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో 20 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఎంపికైన వారందరూ చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌లో విధులు నిర్వహిస్తారని కంపెనీల ప్రతినిధులు రామ్‌కుమార్ తెలిపారు. జాబ్‌మేళాలు ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీల ప్రతినిధులు, తదితరులు హాజరై ఉద్యోగానికి ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు. ఉద్యోగం పొందిన 20 మంది విద్యార్థుల బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రామచంద్రపురం నియోజకవర్గంలో నిరుద్యోగ నిర్మూలనకు మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి చేస్తున్నారు.

మాజీ సిఎం జగన్‌ను కలిసిన ఇంద్రశేఖర్

ప్రజాశక్తి - అంబాజీపేట

మాజీ సిఎం వైఎస్.జగన్‌ను అంబాజీపేట వైసిపి మండల అధ్యక్షులు విత్తనాల ఇంద్రశేఖర్ తాడేపల్లిలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను మాజీ సిఎం జగన్ పి.గన్నవరం నియోజకవర్గం తాజా పరిణామాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ ప్రజలకు అండగా నిలవాలని ఇంద్రశేఖర్‌కు జగన్‌కు సూచించారు. ప్రజల పక్షాన పోరాటం చేసి ప్రజలకు న్యాయం చేకుర్చే దిశగా కృషి చేయాలని జగన్ సూచించారని ఈ సందర్భంగా ఇంద్రశేఖర్ వివరించారు.



తాడేపల్లిలో మాజీ సిఎంతో జగన్‌తో విత్తనాల ఇంద్రశేఖర్

పత్రికలు వాస్తవాలను వెలికి తీయాలి

రాజోలు ఎంఎల్‌ఎ వరప్రసాదరావు

ప్రజాశక్తి - రాజోలు

ప్రజలకు మేలు చేసే సమాచారం అందిస్తూ, వాస్తవాలు వెలికి తీయాలని రాజోలు ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్ అన్నారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా ప్రచురించిన రాజోలు నియోజ కవర్గ ప్రత్యేక సంచికను ఆయన స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేవ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రత్యేక సంచిక తీసుకొచ్చిన ప్రజాశక్తి సిబ్బందికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు ఉండాలని, ఆ దిశగా ప్రజాశక్తి మంచి కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలను అధికారులు, ప్రజా ప్రతి నిధుల దృష్టికి తీసుకొచ్చి ప్రజలకు మేలు చేసేందుకు ప్రజాశక్తి మరింత సమర్థవంతంగా పని చేయాలన్నారు. విలువలకు కట్టుబడి నిజాన్ని నిర్భయంగా ప్రజలకు చేరవేయడం ప్రజాశక్తికే సాధ్యమ న్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో అక్షరాలను ఆయుధంగా మలిచి ఉద్యమానికి ఊపిరిపోసిందని, ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని 1981 నుంచి దినపత్రికగా ఆవిర్భవించిందన్నారు. ప్రజా సమస్యలను వెలికితీస్తూ కథనాలు రాస్తూ ప్రభు త్వ సంక్షేమ పథకాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేర వేస్తోందని తెలిపారు. ప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలిచిన ప్రజాశక్తి ఇలాంటి వార్షికోత్స



ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న రాజోలు ఎంఎల్‌ఎ దేవ వరప్రసాద్

వాలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.సోషల్ మీడియా ప్రభావం ఉన్నప్పటికీ జనం గొంతును పాలకుల దృష్టికి తీసుకువెలుతూ ప్రజాస్వామ్య, లౌకిక విలువలకు రక్షణ కవచంగా నిలు స్తోందని చెప్పారు. భవిష్యత్తులో ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివద్ధి చెందాలని కోరు కుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా డెల్టా ఛైర్మన్ గుబ్బల శ్రీనువాస్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెదకాపు, రాజోలు ఎంపిపి కడలి శ్రీదుర్గ, జడ్‌పిటిసి సభ్యురాలు మట్టా శైలజా, వైస్ ఎంపిపిలు పొలమూరి శ్యాంబాబు, ఇంటిపల్లి ఆనందరాజు, తహశీల్దార్ భాస్కర్, ఎంపిడిఒ వెంకటేశ్వరరావు, ప్రజాశక్తి ప్రతినిధులు భీమేష్, పీతల రాజశేఖర్, ఇంజేటి రఘు పలువురు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార దిశగా పని చేయాలి

ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు

ప్రజాశక్తి - కాట్రేనికోన

నిష్పక్షమైన కథనాలతో ప్రభుత్వానికి ప్రజలకు వారధిల పనిచేసి సమస్యలు పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు సూచించారు. శనివారం కాట్రేనికోనలో ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ దాట్ల మాట్లాడుతూ ప్రభుత్వాల ఏర్పాటుకు పత్రికలే ప్రధాన భూమిక వహిస్తాయన్నారు. స్వార్థ ప్రయోజనాలకు పత్రికలను ఆయుధాలుగా వాడుకోవడం సరికాదన్నారు. 'ప్రజాశక్తి' కమ్యూనిస్టు భావాలతో ప్రతి అక్షరం ప్రజల పక్షాన పనిచేస్తోందని ఆయన కితాబుఇచ్చారు. రాష్ట్రంలో అనేక సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తుందని కొని యాడారు. కొన్ని పత్రికలు అవస్తవాలను ప్రచురిస్తూ తన అస్తిత్వాన్ని కోల్పోతున్నాయని అన్నారు. 'ప్రజాశక్తి' అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆక్వా బోర్డ్ డైరెక్టర్ విత్తనాల నాగ శ్రీనివాసరావు, రాష్ట్ర మత్స్యకార కార్పొ



ప్రజాశక్తి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు

రేషన్ మాజీ ఛైర్మన్ నాగిడి నాగేశ్వరరావు, సర్పం చులు గంటి వెంకట సుధాకర్, చెల్లి సురేష్, దంతులూరి సీతా రామకృష్ణంరాజు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ ఆకాశం శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ వాసంశెట్టి రాజేశ్వ రరావు, నీటి సంఘం అధ్యక్షులు పెన్మమరాజు రంగరాజు, ఇసుకపట్ల వెంకటరమణ, బండారు ఏసు, నీటి సంఘం డైరెక్టర్ సుంకర బుజ్జి, సొసైటీ అధ్యక్షులు ఫిసింగి రంగారావువర్మ, వి.నాగేశ్వరరావు, పిఎస్ ఎన్.రాజు, ఎస్‌విఎస్.వర్మ, ఇసుక పట్ల వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ వెంకటాచలం, పంచాయతీ కార్యదర్శి జెవివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఇద్దరిపై కేసుల నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఇద్దరు వ్యక్తులు కొట్టుకున్న సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఆత్రేయపురం గ్రామానికి చెందిన వేగేశ్న వెంకట సత్య ప్రసాద్ రాజు మరియు వేగేశ్న వెంకట కృష్ణంరాజు బుధవారం రావిచెట్టు సెంటర్లో ఒకరినొకరు దుర్భాష లాడుకుని కొట్టుకున్నారు. ఒకరిపై ఒకరు స్థానిక స్టేషన్లో ఫిర్యాదులు చేసుకున్నారు. వారి ఫిర్యాదులు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము తెలిపారు.

దాడి ఘటనపై కేసు నమోదు

ప్రజాశక్తి - చాగల్లు

దాడి ఘటనలో నిందితునిపై కేసు నమోదు చేశామని చాగల్లు ఎస్ఐ కె.నరేంద్ర తెలిపారు. ఈ నెల 14న చాగల్లు మండలం దారవరం గ్రామానికి చెందిన గాలింకి అలేఖ్యను గ్రామానికి చెందిన గాలింకి సత్యనారాయణ అసభ్యకరంగా తిట్టాడు. దీంతో ఆమె కుమారుడు గాలింకి లోకేష్ సత్యనారాయణను ప్రశ్నించాడు. ఆగ్రహంతో సత్యనారాయణ లోకేష్పై కర్రతో దాడి చేశాడు. ఈ మేరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలేఖ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

డ్రైవర్ వద్ద నగదు కాజేసిన నకిలీ ఎస్ఐ

ప్రజాశక్తి -కొవ్వూరు

జాతీయ రహదారిపై గోవర్ధనగిరి మెట్ట సమీపంలో సర్వీస్ రోడ్లో నిలిపి ఉన్న ఐసర్ వ్యాన్ డ్రైవర్ నుంచి ఓ కేటుగాడు సబ్ ఇన్స్పెక్టర్ వేషం వేసి రూ.2వేలు కాజేశాడు. శంషాబాద్ నుంచి రాజమండ్రికి వాషింగ్ పౌడర్ లోడుతో ఐసర్ వ్యాన్ మంగళవారం బయలుదేరింది. అర్ధరాత్రి డ్రైవర్కు నిద్ర రావడంతో సర్వీస్ రోడ్లో వ్యాన్ను నిలిపి నిద్రపోతున్నాడు. ఆ సమయంలో పోలీస్ యూనిఫాంలో వచ్చిన ఒక వ్యక్తి తాను ఎస్ఐని అని చెప్పి లారీ రికార్డ్ చూపించమన్నాడు. రికార్డు సరిగా లేదు రూ.5వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తన వద్ద రూ.2వేలు మాత్రమే ఉన్నాయని డ్రైవర్ చెప్పడాడు. లారీని స్టేషన్కు తరలించాలని దబాయించాడు. చివరకు రూ.2వేలు తీసుకుని బైకుపై ఉడాయించాడు. తెలంగాణలోని మేడ్చల్ జిల్లాకు చెందిన గాండ్ల సంతోష్ అనే లారీ డ్రైవర్ కొవ్వూరు రూరల్ పోలీస్ స్టేషన్లో పోలీసులను సంప్రదించాడు. జరిగిన ఉదాంతమంతా చెప్పి తాను మోసపోయినట్లు గుర్తించి ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ కె.శ్రీహరి తెలిపారు.

యువత మత్తుకు బానిస కావొద్దు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఎస్ఐ, సిహెచ్ రాజేష్ సూచించారు. గొల్లవిల్లి సిఎస్ఎం కళాశాల విద్యార్థులతో బుధవారం ఎస్ఐ రాజేష్ డ్రగ్స్ వద్దు బ్రో అంటూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి, కొకైన్ వంటి మత్తు పదార్థాలు తాగడం అమ్మడం చట్టరీత్యా నేరమన్నారు. విద్యార్థులపై ఒక్క కేసు నమోదైనా వారి జీవితం నాశనం అవుతుందని అన్నారు. మత్తులోనే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని యువత చెడు వ్యసనాలు ద్వారా జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

విద్యతోనే సమాజంలో మార్పు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

యువత విద్యావంతులైనప్పుడే సమాజంలో మార్పు సాకారమౌతుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక డిగ్రీ కళాశాలలో బుధవారం 'ప్రపంచ శాంతి స్థాపనలో విద్య యొక్క పాత్ర' అనే అంశం పై ప్రభుత్వ సహకారంతో ముస్లిం కమ్యూనిటీ సంస్థ సెమినార్ నిర్వహించింది. కార్యక్రమంలో సంస్థ రిసోర్స్ పర్సన్ జావెద్ అహమద్ ఫాషా, తారీఖ్ అహమద్, వైస్ ప్రిన్సిపల్ కె.చిట్టిబాబు, ఎన్.తులసి లక్ష్మి, షేక్ సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

ప్రజాశక్తి - అమలాపురం

. స్థానిక కలెక్టరేట్ నందు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివద్ధి కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంత్యోత్సవాలను స్థానిక కలెక్టరేట్ నందు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా జెసి టి.నిశాంతి మాట్లాడుతూ సమా జంలో ప్రతి పనికి విశ్వ కర్మ ప్రేరణ ఉందని స్ఫూర్తి ప్రదాత విశ్వకర్మ మహర్షి చూపిన మార్గాన్ని అనుసరించాలన్నారు. వాస్తు శిల్పి యంత్ర పరికరాలు ఆవిష్కరణలతో ప్రపంచ శిల్పిగా విశ్వకర్మ పేరుగాంచారన్నారు. కార క్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ పి. జ్యోతిలక్ష్మీదేవి, ఎఒ కాశీ విశ్వేశ్వరరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీనివాసరావు, కుల పెద్దలు ఎ. వేణుగోపాల్, పి.చిదంబరాచారి, బి. మణి శ్రీకాంత్, వి.సత్యనారాయణ, పి.వెంకటరమణ, బి.ప్రకాష్, కె. రమణ తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు**: మండల పరిషత్ కార్యాలయములో, మామిడికుదురు పంచాయతీలో బుధవారం విశ్వకర్మ జయంతి నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపిడిఒ భవాని, సర్పంచ్ గౌస్ మోహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సిఎం వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

పంటలు పండిస్తాం యూరియా అందించమంటే యూరియా వాడటం వల్ల క్యాన్సర్ వస్తుందని దానికి రైతులే కారణమని సిఎం చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు అన్నారు. సిఎం చంద్రబాబు తన మాటలను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభాకరరావు డిమాండ్ చేశారు. బుధవారం మండపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్షణం రాష్ట్ర రైతాంగానికి సిఎం చంద్రబాబు క్షమాపణ చెప్పి రైతులకు కావలసిన ఎరువులు, యూరియాలను ఎంఆర్పికే సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని కిసాన్ కాంగ్రెస్ డిమాండ్ చేస్తోందన్నారు.

రహదారుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ప్రస్తుత కూటమి ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి ప్రత్యేక కషి చేస్తుందని ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ప్రపంచ బ్యాంకు నిధులు రూ.3కోట్లతో ఉప్పలగుప్తం నుంచి పేరాయి చెరువుకు, రూ.2 కోట్లతో చల్లపల్లి నుంచి వాసాలతిప్ప వరకు నిర్మించనున్న రహదారులకు బుధవారం ఎంఎల్ఎ ఆనందరావు శంకుస్థాపనలు చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. కార్యక్రమా లలో సర్పంచ్లు ఇ.జయమణి, కడిమి చిన్నవరాజు, టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ, రాష్ట్ర ఆక్వా కల్చర్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, డిఇఇ అన్యం రాంబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రహదారులకు అధిక ప్రాధాన్యత

ప్రజాశక్తి - ముమ్మిడివరం

కూటమి ప్రభుత్వం రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిస్తోందని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. మండలంలోని కొత్తలంక గ్రామంలో పచ్చమట్లవారిపాలెం రోడ్డుకు ఎంఎల్ఎ సుబ్బరాజు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రూ.96.31లక్షల నాబార్డ్ నిధులతో నిర్మించే రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిం చాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తాడి నరసింహారావు, దాట్ల పథ్వీరాజ్, గుత్తుల సాయి గుత్తుల కళ్యాణి, ఎంపిటిసి సభ్యురాలు దుర్గా, మాజీ సర్పంచులు గుత్తుల మల్లికార్జునరావు, కోర్ల కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు

ప్రజాశక్తి - కాట్రేనికోన

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక పిహెచ్సిని సందర్శించి సదుపాయాలు అమలుపై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికిగాను బిపి హెచ్యు నిధులు రూ.62 లక్షలతో నూతన భవనం నిర్మాణం చేపటనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో స్థల పరిశీలన చేశారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది పనిచేయాలన్నారు. కార్యక్రమంలో చెల్లి సురేష్, దాట్ల పవన్, నాగేశ్వర రావు, పిఎస్ఎన్రాజు ,ఆకాశం శ్రీనివాస్, విత్తనాల బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి పంచాయతీ భవనాల అవసరం

ప్రజాశక్తి - కాట్రేనికోన

గ్రామ పరిపాలన సజావుగా సాగి స్థానికంగా అభివృద్ధి పనులు చేసుకునేందుకు ప్రజలకు సౌకర్యంగా ఉండే గ్రామపంచాయతీ భవనాలు అవసరంఉందని ప్రభుత్వ విప్, ముమ్మిడి వరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. ఉపాధి హామీ పథకం నిధులు రు.35 లక్షలతో నూత నంగా నిర్మించిన కాట్రేనికోన సచివాలయం(1) రెండంతస్తుల భవనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వర రావు, మండల వైసిపి కన్వీనర్ నల్లా నరసింహమూర్తి, వైస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు చెల్లి సురేష్, ఆకాశం శ్రీనివాస్, దాట్ల పవన్ తదితరులు పాల్గొన్నారు.

అనుబంధ పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి

ప్రజాశక్తి - అంబాజీపేట

అమరావతిలో ఎపి డెవలప్మెంట్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎపిఐడిసిఎల్ డైరెక్టర్ మట్టపర్తి భారతి బుధవారం పరిశ్రమల శాఖ మంత్రి టి.జి.భరత్, ఎపిఐడిసి ఎల్ కార్పొరేషన్ ఛైర్మన్ డేగల ప్రభాకరరావులను మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి, ఛైర్మన్లు భారతికి పూలబొకె అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఐదుగురు డైరెక్టర్లకు జిఒ ప్రతులు అందజేశారు. జిల్లాలో కొబ్బరి, అరటి, మొక్కజొన్న, వక్క,పామాయిల్ తదితర వాణిజ్య పంటలు విస్తారంగా సాగవుతాయని వాటి ఉత్పత్తులు ఆధారంగా అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు విషయమై మంత్రి, ఛైర్మన్ల దృష్టికి భారతి తీసుకువెళ్లారు. వారు స్పందించి చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ఎకరానికి రూ.6 లక్షలు ప్రభుత్వం సహాయం అందిస్తుందన్నారు. ఔత్సాహికులు ముందుకు వస్తే ఆయా ఉత్పత్తులు అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు చేయూతనిస్తామన్నారు.

సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టి కృషి చేయాలని ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి అచ్యుత జానకి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పలువురు సభ్యులు తమ తమ గ్రామాల్లో ఉన్న సమస్యలను అధికారుల దష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని కోరారు. అలాగే ఆయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ఆయా శాఖల అధికారులు వివరిం చారు. ఇప్పటివరకు తమ హయాంలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పలువురు సభ్యులు సమా వేశంలో వివరించారు. సమావేశంలో జడ్పిటిసి గెడ్డం సంపదరావు, వైస్ ఎంపిపిలు సాదే శ్రీనివాస రావు, నడింపల్లి విజయలక్ష్మి, సర్పంచ్ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, సర్పంచ్లు జిన్నూరి వెంకటేశ్వరరావు, బద్రి బాబ్జి, చిక్కం పెదబాబు,యర్రంశెట్టి రామచంద్రరావు, వాకపల్లి ఈశ్వరి, జొన్నాడ శ్రీదుర్గ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మండల కమిటీ సమావేశం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

మండల కేంద్రంలో టిడిపి మండల కమిటీ అత్యవసర సమావేశం బుధవారం నిర్వహిం చారు.ఈ సమావేశానికి మండల టిడిపి అధ్యక్షులు రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిధులుగా ఎంపీ గంటి హరీష్ మధూర్, ఎంఎల్సి పేరాబత్తుల రాజశేఖరం, ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద సమక్షంలో మండల నూతన కమిటీ ని ప్రకటించారు. మండల నూతన కమిటీ టిడిపి అధ్యక్షులు సాగిరాజు వెంకట సూర్యనారాయణ వర్మ, వైస్ ప్రెసిడెంట్ ఉండ్రు నరసింహమూర్తి,ప్రధాన కార్యదర్శి బొంతు శ్రీరాములు ప్రమాణస్వీకారం చేశారు. ముందుగా ఐ.పోలవరం దుర్గమ్మ గుడి నుంచి కేశనకుర్రు వెళ్లే మార్గానికి రూ 2కోట్లు నిధులతో సిసి రోడ్డుకు ఎంఎల్ఎ సుబ్బరాజు శంకుస్థాన చేశారు. 40 మంది లబ్ధిదారులకు సి ఎంఆర్ఎఫ్ చెక్కులను ఎంఎల్ఎ సుబ్బరాజు పంపిణీ చేశారు.కార్యక్రమంలో కాకర్లపూడి రాజేష్, గుత్తుల సాయి, చెల్లి అశోక్, తాడి నరసింహారావు, కాట్రేనికోన, ముమ్మిడివరం, తాళ్లరేవు మండలాలకు చెందిన టి.డి.పి.పార్టీ మండల అధ్యక్షులు, సొసైటీ ఛైర్మన్లు, నీటి సంఘం డిసి ఛైర్మన్లు, గ్రామకమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

కంప్యూటర్, ప్రింటర్, ఫ్యాన్ బహూకరణ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

గ్రామీణ ప్రాంతాల్లో విద్యాసంస్థల అభివద్ధికి సహాయకారిగా ఉంటూ తమ వంతు సహాయంగా ఐడిబిఐ బ్యాంక్, అమలాపురం శాఖ యాజమాన్యం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వన్నె చింతలపూడి/ సమనసకు రూ.75 వేలు విలువచేసే కంప్యూటర్, ప్రింటర్, ఫ్యాన్లను బుధవారం బహూకరించారు. దీనిని సమనస గ్రామ సర్పంచ్ పరమట శ్యామ్ కుమార్, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ ల చేతుల మీదుగా పాఠశాల హెచ్ఎం జి.నాగసత్యనారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠ శాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమంలో అమలాపురం బ్రాంచ్ మేనేజర్ బ్రహ్మతేజ, రాజోలు బ్రాంచ్ మేనేజర్ శివశేఖర్ కుమార్, ఐడిబిఐ బ్యాంక్ సిబ్బంది ఎన్.ప్రకాష్, కె.బాలకృష్ణలను పాఠశాల యాజమాన్యం తరపున ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వన్నెచింతలపూడి గ్రామ సర్పంచ్ నక్కా నాగరత్న రాజామణి, సమనస ఉప సర్పంచ్ మామిళ్ళపల్లి దొర బాబు, ఎస్ఎంసి ఛైర్మన్ ఎలిపే ముత్యాలబాబు, భీమ మహేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

30 నాటికి పంట నమోదు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

సెప్టెంబర్ 30 నాటికి ప్రతి రైతు పంట నమోదు పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సద్గురు మూర్తి తెలిపారు. బుధవారం కె.గంగవరం మండలం కూళ్ల, యండగండి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి నిర్వహించారు. కార్యక్రమంలో కూళ్ళ సర్పంచ్ చిల్లే నాగేశ్వరరావు , నీటి సంఘం అధ్యక్షుడు చిట్టిబాబు, విఎఎలు భూషణం, శ్రీలక్ష్మి , రైతులు పాల్గొన్నారు.

రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గుచూపాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రైతులు ఎరువులు పురుగుమందులు తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలని రామ చంద్రపురం ఎఒ టివిఆర్.మణిదీప్ సూచించారు. అన్నాయిపేటలో పొలంపిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

వికలాంగ చిన్నారులకు మ్యూజిక్ థెరపీ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల కేంద్రమైన కపిలేశ్వరపురం భవిత కేంద్రంలో వికలాంగ చిన్నారులకు బుధవారం మ్యూజిక్ థెరపీ ద్వారా విద్యా బోధన చేశారు. ఈ సందర్భంగా ఐఈఆర్ టి.సునీత మాట్లాడుతూ వీళ్లంతా సిడబ్ల్యుఎస్ఎన్ వాళ్లకి స్టడీ అనేది బ్లాక్ బోర్డ్ వెర్నింగ్ అయితే అంత ఎఫెక్ట్ డ్ గా నేర్చుకోలేరన్నారు. అందుకోసం వాళ్లకి వెర్నింగ్ అనేది ఆటలు, పాటలతో, నేర్పడం ద్వారా ఎంతో ఆశక్తిగా నేర్చుకుంటారన్నారు. దీనికోసం ప్రతి పాఠాన్ని పాటలాగా కన్వర్ట్ చేసి చెప్పడం వల్ల పిల్లలు ఇష్టంగా ఆహ్లాదంగా నేర్చుకుంటున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో వికలాంగ చిన్నారులు పాల్గొన్నారు.



సుబ్రహ్మణ్యంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సిబ్బంది తదితరులు

రావులపాలెం ఎంపిడిఒగా సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - రావులపాలెం

మండల పరిషత్ అభివద్ధి అధికారిగా సిహెచ్.సుబ్రహ్మణ్యం బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు.ఈయన అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం ఎఒగా విధులు నిర్వహించి ప్రమోషన్పై రావులపాలెం ఎంపిడిఒగా బాధ్యతలు స్వీకరించారు. ఈయనకు మండల పరిషత్ ఎఒ మంగతాయారు, ఇఒపిఆర్డి ఎం. శ్రీనివాసరావు, రిటైర్డ్ డిప్యూటీ ఎంపిడిఒ గంగుల కృష్ణ, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ కె. శారద, జూనియర్ అసిస్టెంట్ జిఎస్.విజయ్, కార్యదర్శులు, సిబ్బంది అభినందనలు తెలియచేసారు.

ఉప్పలగుప్తం ఎంపిడిఒగా కృష్ణ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం ఎంపిడిఒగా డి.కృష్ణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఇప్పటివరకు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఎఒగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడకు ఎంపిడిఒగా వచ్చారు. ఇప్పటివరకు ఇన్ఛార్జ్ ఎంపిడిఒగా కార్యాలయ ఎఒ భూపతిరాజు తులసి కృష్ణ వ్యవహరించారు. బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఒ కృష్ణను ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

వెంకన్న హుండీ ఆదాయం రూ.1.49 కోట్లు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని బుధవారం ఆలయ ముఖ మండపంలో అసిస్టెంట్ కమిషనర్ దేవదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అధికారి వి సత్యనారాయణ పర్యవేక్షణలో 27 రోజులుగాను లెక్కించారు. లెక్కింపులో స్వామి వారి ప్రధాన హుండీలు, అన్నదాన హుండీలు మొత్తం కలిపి రూ.1 కోటి 49 లక్షల 21 వేల 278, 28 గ్రాముల బంగారం, 2 కేజీల 180 గ్రాముల వెండి అలాగే ఏడు దేశాల 45 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చాయని ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో దేవదాయ శాఖ తనిఖీదారు టివిఎస్ఆర్.ప్రసాద్, గ్రూపు దేవాలయాల కార్య నిర్వహణ అధికారి ఎం.సత్యనారాయణ, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

'తాగునీరు, విద్యుత్ సమస్యలను అధిగమించాం'

ప్రజాశక్తి - రాజోలు

రాజోలు మండలంలో తాగునీరు, విద్యుత్, రహదారుల సమస్యలను అధిగమించామని మిగిలిన సమస్యలపై గ్రామల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి పెట్టాలని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. బుధవారం రాజోలు మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపిపి కడలి శ్రీ దుర్గ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంఎల్ఎ మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గంలో ఏళ్ల నాటి సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. సమావేశంలో జిల్లా డెల్టా చైర్మన్ గుబ్బల శ్రీనువాస్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెదకాపు, రాజోలు ఎంపిపి కడలి శ్రీదుర్గ, జడ్పిటిసి మట్టా శైలజా, వైస్ ఎంపిపిలు పొలమూరి శ్యాంబాబు,ఇంటిపల్లి ఆనందరాజు అధికారులు పాల్గొన్నారు.

బాలబాలాజీ దేవస్థానం మాజీ ఛైర్మన్ రామకృష్ణ మృతి

ప్రజాశక్తి - మామిడికుదురు



రామకృష్ణ (ఫైల్)

నగరం గ్రామానికి చెందిన అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానం మాజీ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ (60) బుధవారం మృతి చెందారు. ఆయన బాల బాలాజీ దేవస్థానం ఛైర్మన్గా, నగరం పిఎ సిఎస్ ఛైరన్గా, వైసిపి గ్రామ శాఖ అధ్యక్షుడిగా సేవలందించారు ఆయన గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైసిపి పి.గన్నవరం నియోజకవర్గ కోఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు, మాజీ ఎంఎల్ఎ పాముల రాజేశ్వరి దేవి తదితరులు రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు బాల బాలాజీ దేవస్థానం ఛైర్మన్గా చిట్టూరి రామకృష్ణ ఆలయ అభివద్ధికి సేవలు అందించారని, ఆయన మృతి తీరనిలోటని సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు అన్నారు. ఆలయ ఉద్యోగులు చిట్టూరి మతి కి మౌనం పాటిస్తూ నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

జొన్నాడ వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్

ప్రజాశక్తి - ఆలమూరు

రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్.విద్యాసాగర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ సిబ్బందితో మండలంలోని జొన్నాడ సెంటర్, జొన్నాడ – కపిలేశ్వరపురం ఏటిగట్టు రోడ్డులో బుధవారం వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా హెల్మెట్లు, రికార్డులు లేని 25 వాహనాలకు సుమారు రూ.10 వేల వరకు జరిమానా విధించారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకుని రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.

నానో ఎరువులపై అవగాహన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రైతులు నానో ఎరువుల వినియోగం పై అవగాహనా పెంచుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వి బోస్ బాబు సూచించారు. నగర పంచాయతీ పరిధిలోని ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం నందు బుధవారం జిల్లా సహాయ వ్యవసాయ సమాచాలకులు షంషి అధ్యక్షతన అభ్యుదయ రైతులు సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బోసు బాబు మాట్లాడుతూ రైతులు సాగులో వస్తున్నా మార్పులకు అనుగుణంగా నానో ఎరువులను వినియోగించు కోవాలన్నారు. అంతే కాకుండా ఇఫ్కో నానో బాటిల్ కొనుగోలుపై రూ.2 లక్షల వరకు ప్రమాదభీమా వర్తిస్తుందన్నారు. అనంతరం పలువురిని జిల్లా అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

సౌండ్ సిస్టమ్ బహూకరణ

ప్రజాశక్తి - ఐ.పోలవరం

జి.మూలపొలం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న జడ్పి ఉన్నత పాఠశాలకు సౌండ్ సిస్టంను బుధవారం బహూకరించారు. కొమ్మా జోశ్యుల వెంకట సుబ్రహ్మణ్యం, అన్నపూర్ణ దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుమారుడు నాగ శ్రీనివాస్ శర్మ, విషప్రియ వారిచే రూ.14వేలు విలువగల సౌండ్ సిస్టం అందజేశారు. నాగశ్రీనివాస్ శర్మ పాఠశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేస్తు న్నారు. వీరిని పాఠశాల హెచ్ఎం కొప్పిశెట్టి పద్మావతి, ఎస్ఎం సి ఛైర్మన్ కర్రి వెంకట పద్మావతి, సర్పంచ్ మందపాటి విజయలక్ష్మి తదితరులు అభినందించారు.

మహారాజశ్రీ 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు కొవ్వూరు

I.A. No. 607/2025 in O.S. No. 8/2015

Between:

Sri Chitturi Suryanarayana Murthy ...*Petitioner/ 3rd Party*

AND

M/s. Navabharat Limited and Others ...*Respondents/ Defendants*

To:

05. Sri Marina Lalitha Raj, S/o. late Vidhya Sagar Papajirao, Male, C/o. Chitturi Suryanarayana Murthy, R/o. Flat NO. 401, Chitturi Mansion, D.No. 47-2-1, Gandhipuram, Rajamahendravaram.

...*5th Respondent/ 4th Defendant*

పై నెంబరు add పార్టీ పిటిషన్ గ్రంథంలో 5వ రెస్పాండెంటు/ 4వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 22-9-2025 సం౹౹రం తేదీ ఉదయం 10.30 ని౹౹లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంథంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు గ్రంథంను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కొవ్వూరు **దుగ్గిరాల తాతారావు**
15-9-2025 అడ్వకేట్, కొవ్వూరు

CHANGE OF NAME

I, **VIKAS KUMAR JAIN,** S/o. Champalal Jain, D.No. 8-16-14, Vankayala vari Street, Sivalal Lane, Rajahmundry, E.G. District, A.P., Pin: 533101, I have changed my name from **VIKASJAIN** (Old Name) to **VIKAS KUMAR JAIN** (New Name). Hence forth Iam being called **VIKAS KUMAR JAIN,** S/o. Champalal Jain, for all purpose.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, తీపర్రు గ్రామ కాపురస్తురాలు మిరియాల లక్ష్మీనారాయణమ్మ W/o. ప్రసాద్ నా యొక్క ఒరిజినల్ దస్తావేజులు తాడిపర్రు గ్రామానికి చెందిన భూమి R.S. No. 221-1, 221-బి, య.సెం 0.82. డాక్యుమెంట్ నెం. 2140/1992, తేదీ. 5-6-1992 తేదీన క్రయం ఒరిజినల్ డాక్యుమెంట్లు బ్యాంకు నుండి తీసుకుని వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈ క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

అడ్రస్: మిరియాల లక్ష్మీనారాయణమ్మ
W/o. ప్రసాద్, తీపర్రు గ్రామం,
పెరవలి మండలం, తూర్పుగోదావరి జిల్లా,
ఫోన్: 9704066478

పాస్‌పోర్టు పడిపోయినది

డా౹౹ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, మారేడుబాక గ్రామ కాపురస్తులు ఉండ్రాసి శ్యామ్ సుందరం గారి కుమార్తు ఉండ్రాసి రమేష్ బాబు, డోర్ నెంబర్ 2-183 యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా యొక్క పాస్‌పోర్టు నెంబర్ **N 8992860** 22-09-2016 కలది. 09-09-2025వ తేదీన మా ఇంటి నుండి మండపేట కలువ పువ్వు సెంటర్లో గల జిరాక్స్ షాపునకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో నా ఒరిజినల్ పాస్‌పోర్టు పడిపోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

ఉండ్రాసి రమేష్ బాబు
S/o. శ్యామ్ సుందరం, డోర్ నెంబర్ : 2-183
మారేడు బాక - 533308.
డా౹౹ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్ నెంబర్ - 70321 65523

వేలం ప్రకటన

మహారాజశ్రీ తుని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఐ పి నెం. 3/2023 ఓ.ఎస్. నెం. 183/2020

బిట్వీన్

దగ్గుపల్లి సాయిబాబా ... **డి.హెచ్.ఆర్**

మరియు

యజ్జల అప్పారావు ... **జె.డి.ఆర్**

ఈ నెంబరు డిక్రీ బాకీ నిమిత్తము జె.డి.ఆర్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టు వారిచే ది. **07-10-2025** న తేది ఉదయం గం. 10.30 ని.ల లగాయితు బహిరంగంగా వేలం వేయబడును. వేలంలో పాల్గొనదలచిన వారు ది. **07-10-2025** వ తేదీన పై కోర్టులో హాజరై పాడుకొనవచ్చును. వివరాలకు డిహెచ్ఆర్ తరపున అడ్వకేట్ గార్ని గానీ, కోర్టు నజారత్‌లో సంప్రదించగలరు.

షెడ్యూలు

తూర్పుగోదావరి జిల్లా ప్రస్తుతం కాకినాడ జిల్లా, తుని స.రి., తుని మండలం, చామవరం గ్రామం, జిరాయితీ మెర్క భూమి

1వ ప్రతి : సర్వే నెం. 172/7రులో య. 1.56 ట్లు భూమి కి హద్దులు తూర్పు : సర్వే నెం. 172/8 రు లో నాగం వెంకటరమణ గారి భూమి, దక్షిణం: సర్వే నెం. .156 రు లో నాగం సూర్యప్రభ మరియు యితరుల భూమి, పడమర : సర్వే నెం. 154 రు లో యజ్జల అప్పారావు మరియు యితరుల భూమి, ఉత్తరం : సర్వే నెం. 172/6రు లో కురుమళ్ళ శ్రీను గారి భూమి.

2వ ప్రతి : సర్వే నెం. 196/2రులో య.0.03ట్లు భూమి కి హద్దులు తూర్పు : సర్వే నెం. 196/17 రు లో బొప్పన అచ్యుతం గారి భూమి, దక్షిణం: సర్వే నెం. 196/4 రు లో నాగం సూర్యనారాయణ గారి భూమి, పడమర : సర్వే నెం. 196/1 రు లో నాగం సూర్యనారాయణ గారి భూమి, ఉత్తరం : సర్వే నెం. 195 రు లో మేడిశెట్టి వరలక్ష్మి మరియు యితరుల భూమి.

3వ ప్రతి : సర్వే నెం. 196/3రులో య. 0.04 ట్లు భూమి కి హద్దులు తూర్పు : సర్వే నెం. 196/17 రు లో బొప్పన అచ్యుతం గారి భూమి, దక్షిణం : సర్వే నెం. 196/4 రు లో నాగం సూర్యనారాయణ గారి భూమి, పడమర : సర్వే నెం. 196/2 రు లో యజ్జల అప్పారావు గారి భూమి, ఉత్తరం : సర్వే నెం. 195 రు లో మేడిశెట్టి వరలక్ష్మి మరియు యితరుల భూమి.

4వ ప్రతి : సర్వే నెం. 196/8రులో య. 0.07 ట్లు భూమి కి హద్దులు తూర్పు : సర్వే నెం. 196/9 రు లో నాగం సూర్యనారాయణ గారి భూమి, దక్షిణం: సర్వే నెం. 196/13 రు లో యజ్జల నారాయణమూర్తి మరియు యితరుల భూమి, పడమర : సర్వే నెం. 193 రు లో సిద్ధా రాణి మరియు యితరుల భూమి, ఉత్తరం : సర్వే నెం. 196/7 రు లో నాగం సూర్యనారాయణ గారి భూమి

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
ఎ. విజయలక్ష్మి, అడ్వకేట్, తుని
సెల్: 9010374668

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), అమలాపురం వారి కోర్టు

O.S. No. 10/2010

Between:

పిండి సీతారాముడు (died) వగైరాలు -**వాదులు**

మరియు

అమలదాసు వెంకట సత్యనారాయణ (died) వగైరాలు -**ప్రతివాదులు**

To:

D-3: అమలదాసు వరలక్ష్మి, W/o. late వెంకట సత్యనారాయణ, APTWR స్కూల్, రాజవొమ్మంగి, తూ౹౹గో౹౹జిల్లా.

D-4: దేవర తేజస్విని, W/o. శాంతిరాజు, పెనుగొండ, ప౹౹గో౹౹జిల్లా.

D-5: అమలదాసు మహేశ్వరబాబు, S/o. late వెంకట సత్యనారాయణ, APTWR స్కూల్, రాజవొమ్మంగి, తూ౹౹గో౹౹జిల్లా.

ఈ నెంబరు దావాలో వాది పిండి సీతారాముడు గారు, ప్రతివాది అమలదాసు వెంకట సత్యనారాయణ పై ది. 21-10-2008 తేదీ గల క్రయ అగ్రిమెంటును పురస్కరించుకుని క్రమమైన క్రయ దస్తావేజు వ్రాయించవలసిందిగా వగైరా పరిహారములు కోరుచూ దావా దాఖలు చేయగా, వాది, ప్రతివాది యిరువురు మరణించినందున, వాది వారసులు దావాలో పార్టీగా చేరి, ప్రతివాది వారసులైన మిమ్ములను పార్టీగా చేర్చి మీకు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, దావా మీ హాజరు కొరకు **ది. 24-09-2025 నాటికి వాయిదా వేసినారు. కావున ఆరోజు ఉదయం 10.30 ని౹౹లు** లగాయితు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయి మీకు గల ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల స్వయంగా గాని, వకీలు ద్వారా గాని తెలుపవలెను. లేని యెడల దావా మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల రీత్యా తెలియజేయడమైనది.

ఎన్.సూర్యనారాయణమూర్తి
అమలాపురం అడ్వకేట్, అమలాపురం
ది.15-09-25 సెల్: 9441767978

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు ప్రజాప్రతినిధులు అన్నారు. బుధవారం స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌ను కార్యక్రమాన్ని జిల్లాలో పలుచోట్ల ప్రారంభించారు.

అమలాపురం: మహిళ ఆరోగ్యవంతంగా ఉంటేనే కుటుంబం అంతా ఆరోగ్యంగా ఉండి సమాజమం తా ఆనందంగా ఉంటుందనే భావనతో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌ను కార్యక్ర మాన్ని కేంద్రం తీసుకుని వచ్చిందని ఎంపీ గంటి హరీష్ మాదుర్ అన్నారు బుధవారం స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు పిఎం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌ను ఎంపీ హరీష్, ఎంఎల్ఎ అయితా బత్తుల ఆనందరావు ప్రారంభించారు. కార్యక్రమంలో రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ లీనా, డిసిహెచ్ఎస్. డాక్టర్ కార్తీక్, అమ్ముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయు డు, నాయకులు యాళ్ల దొరబా బు మెట్ల రమణబాబు అదనపు డిఎంహెచ్ఒ భరత్‌లక్ష్మి, డిఐఒ బివివి.సత్యనా రాయణ, డాక్టర్ సుమలత , ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్రావు వైద్యులుటీ కే శ్రీనివాసులు స్థానిక ప్రజాప్రతిని ధులు వైద్య సిబ్బంది పాల్గొన్నా రు. **అంబాజీపేట:** గంగలకుర్రు అగ్రహారం సచివాలయంలో సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించి ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్య అతిఇగా విచ్చేసిన డిఎమ్హెచ్ఒ ఎమ్.దుర్గారావు దొర పర్యవేక్షించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. మహిళలు వారి ఆరోగ్యం కాపాడటం కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అంబాజీపేట పిహెచ్సి వైద్యాధికారి కెఎన్.శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఆయిష్ బి.శ్యామ్ సుందర్, కిమ్స్ హౌస్ సర్జన్ అరవింద్, సిహెచ్ఒ బి.అప్పారావు వివిధ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. అలాగే పసుపల్లి సర్పంచ్ మట్టపర్తి నాగరాజు ఆధ్వర్యంలో ముక్కామల పిహెచ్సి వైద్యాధికారి డా.టి.దివ్య శ్రీ



మడుపల్లిలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ

కార్యక్రమం నిర్వహించారు. **ఆలమూరు:** ఆడబిడ్డల ఆరోగ్యమే లక్ష్యంగా విద్య, ఐసిడిఎస్, వైద్య ఆరోగ్య శాఖలు సంయుక్తంగా పనిచేయాలని ఎంపిడిఒ ఎ.రాజు అన్నారు. మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల పిహెచ్సిల్లో ఆయన అధ్యక్షతన స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌పై అవగాహన కల్పిస్తు, ర్యాలీలు బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏడిద సత్య శ్రీ మెహర్‌ప్రసాద్, నీటి సంఘం అధ్య క్షుడు గారపాటి శ్రీనివాస్ చౌదరి, ఎంఇఒ అప్పాజీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి, వైద్యాధికారులు డాక్టర్ ఎన్.లక్ష్మీ స్నేహ, డాక్టర్ డి.సాయి కిషోర్, వైద్యులు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** అంగర పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. అంగర పి హెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ పి.రత్న కుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. **అయినవిల్లి:** మడుపల్లి గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రం నందు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమంలో భాగంగా అయినవిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి బి.మంగాదేవి ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని పి గన్నవరం నియోజవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.